



మహిళలకే అగ్రతాంబూలం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్నిరంగాల్లో మహిళలే అగ్రతాంబూలం ఇస్తున్నారు. రాష్ట్రంలో ఏకంగా ఎన్నడూ లేని విధంగా 32లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందజేయటంతో పాటు, పూర్తిస్థాయిలో వారికే హక్కులు కల్పించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుంది. వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అనేది సుస్పష్టం. మహిళా సాధికారిత సీఎం వైఎస్‌ జగనన్న ద్వారానే సాధ్యపడుతుంది. గత ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని విస్మరించింది. సీఎం వైఎస్‌ జగన్‌ మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చారు. వైఎస్సార్‌ చేయూత ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచారు. అమ్మ ఒడి, వైఎస్సార్‌ చేయూత, డ్వాక్రా రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను మహిళలకు చేరువ చేశారు. సీఎం వైఎస్‌ జగనన్న మహిళల పక్షపాతి అనేది సుస్పష్టం.

అన్నిరంగాల్లో అతివలకే అగ్రపీఠం

జెడ్పీ చైర్‌పర్సన్‌ కత్తెర హెనీ క్రిస్టినా



గుంటూరు ఎడ్యుకేషన్‌: రాష్ట్రంలో మహిళా సాధికారత పెరిగింది. కుటుంబాన్ని చక్కదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారు. మానవాళి మనుగడను ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో కీలకమైన మహిళలు పురుషులతో సమానంగా విద్య, వైద్య, క్రీడా, రాజకీయ రంగాల్లో పైచేయి సాధిస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలను గౌరవప్రదమైన స్థానంలో నిలిపారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో అట్టడుగువర్గాలకు చెందిన అతివలు రాజకీయ, నామినేటెడ్‌ పదవుల్లో రాణిస్తున్నారు. సమాజంలో మహిళా చైతన్యం పెరగడంతో పాటు బాలికా విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

మహిళా సాధికారతకు పెద్దపీట

ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత



తాడికొండ: మహిళా సాధికారతకు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రతి పథకాన్ని మహిళలకు అందజేస్తూ ఇళ్ల స్థలా లు, పక్కా ఇళ్ల నిర్మాణం, అమ్మ ఒడి, వైఎస్సార్‌ చేయూత, ఆసరా వంటి పలు పథకాలను మహిళలకు ఇచ్చి వారిని ఆర్థికంగా లక్షాధికారులను చేశారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని అమలు చేసి ఆ చట్టాలను సక్రమంగా అమలు చేసేందుకు ప్రత్యేక పోలీస్‌ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఏపీకి మొట్టమొదటి హోం మంత్రిగా ఓ దళిత మహిళనైన నన్ను జగనన్న నియమించారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో ముందంజలో నడుస్తున్నారనేందుకు ఏపీని ఉదాహరణగా తీసుకోవచ్చు.

న్యూస్‌రీల్‌

వైఎస్సార్‌ సీపీ పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులుగా ఎస్‌.ఎం.జియావుద్దీన్‌

పట్నంబజారు: రాష్ట ముఖ్యమంత్రి, వైఎస్సార్‌ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులుగా ఎస్‌.ఎం.జియావుద్దీన్‌ను నియమిస్తూ గురువారం ఆదేశాలు జారీ అయ్యాయి. ఈమేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇకపై పెదకూరపాడు నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా ఎస్‌.ఎం.జియావుద్దీన్‌ వ్యవహరించనున్నారు.

అలరించిన అటవీశాఖ స్టాళ్లు

నరసరావుపేట రూరల్‌: మహాశివరాత్రి పర్వదినాన త్రికోటేశ్వరుని దర్శనానికి వచ్చే యాత్రికుల కోసం అటవీ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఘాట్‌రోడ్డులోని ఎకో పార్క్‌ వద్ద వివిధ రకాల పుష్పాలతో ఏర్పాటుచేసిన స్వాగత స్టాల్‌ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





విద్యుద్దీపాల అలంకరణతో కళకళలాడుతున్న పెదకాకాని శివాలయం



విద్యుత్‌ వెలుగుల్లో కోటప్పకొండ ఆలయ గాలిగోపురం



చేబ్రోలు క్వారీ తిరునాళ్లకు సిద్ధమైన దేవాలయం

ఏ పూలు తేవాలి నీ పూజకు..

మహాశివరాత్రి పర్వదినం భక్తులకు ముక్తిదాయకం. అందునా శైవక్షేత్రాల్లో శివయ్య దర్శనం కోసం భక్తులు బారులుతీరి కనపడతారు. ఎందుకంటే ఈశ్వరుడిని అడిగిన తరువాత ఇక మరొకటి ఎవరినీ అడగాల్సిన అవసరం రానివ్వడన్న భావనతో. 'శంకరా అంటే నాకు చక్కెర లెక్కనుంటాది' అని భక్తిగా అర్చించినా, 'చేతులారంగ శివుని పూజింపడేని, నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని' అని సేవించినా ఇట్టే అనుగ్రహమిచ్చే స్వామి సదాశివుడు. ఇవాళ ఆ స్వామి లింగోద్భవ వేళలో దర్శనమిచ్చిన పర్వదినం. 'తలమీద చెంబుడు నీళ్లు పోసి శంకరా!' అని ఆర్తిగా పిలిస్తే కరిగిపోయే తత్వం ఆ సదాశివుడిది. 'ఇందుగలడందు లేడని' అన్నట్లుగా స్వామి ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో ప్రతిష్టుతుడై భక్తులను అనుగ్రహిస్తూ పూజలందుకుంటున్నాడు. అందునా ప్రధానంగా త్రికూటాద్రిపై (కోటప్పకొండ) మేధా దక్షిణామూర్తిగా (కోటయ్య స్వామి) కొలువుదీరి భక్తులను విశేషంగా అనుగ్రహిస్తున్నారు. ఆయనకు ప్రభ కట్టుకుని వెళ్లి దర్శించుకుంటే కోరిన వరాలనిస్తాడని ప్రతీతి. ఇక కృష్ణా తీరంలో (అమరావతి) కొలువై ఉన్న అమరేశ్వరుడి దర్శనం ముక్తిదాయకంగా చెబుతారు. పెదకాకాని , గోవాడ, చేజర్ల, క్వారీ, సత్రశాల వంటి ప్రాంతాల్లో స్వామి వేర్వేరు పేర్లతో కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తున్నారు. – సాక్షి, నెట్‌వర్క్‌

ప్రతి ఇంటికీ మేలు చేసిన జగనన్న

వైఎస్సార్‌ సీపీ నరసరావుపేట లోక్‌సభ సమన్వయకర్త పి.అనిల్‌ కుమార్‌ యాదవ్‌



మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌ యాదవ్‌, పక్కన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటే ఎంతో ఇష్టమని, ఇక్కడ రూ.కోట్లు ఖర్చుపెట్టే వారున్నా వారిని కాదని బీసీ యాదవ కులానికి చెందిన తనను నరసరావుపేట స్థానానికి ఎంపీ అభ్యర్థిగా పంపారని వైఎస్సార్‌ సీపీ నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గ సమన్వయకర్త పి.అనిల్‌కుమార్‌ యాదవ్‌ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, సతీమణి నంబూరు వసంతకుమారి, వారి కుమారుడు కళ్యాణ్‌ చక్రవరితో కలసి అనిల్‌కుమార్‌ యాదవ్‌ మాదిపాడు పంచాయతీ పరిధిలోని స్వయంభు సత్తెమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో అనిల్‌కుమార్‌ యాదవ్‌ మాట్లాడుతూ జగనన్న ఏది చెబితే అది చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తననూ మీలో ఒకడిగా ఆదరించాలన్నారు. ఎమ్మెల్యే శంకరన్నకు తోడుగా ఉంటానన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలన్నింటిని సీఎం జగన్‌ మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. ప్రతి ఇంటికీ మేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో మీ అందరికీ మేలు జరిగిందనుకుంటేనే మళ్లీ ఆశీర్వదించాలన్నారు. చెరుకుంపాలెంలో నిర్మించిన గ్రామ స్వాగత ద్వారాన్ని ప్రారంభించారు. కొత్తపల్లిలో టీటీడీ నిధులతో నిర్మించే శ్రీకృష్ణ దేవాలయానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అచ్చంపేటలో కార్యకర్తలు, నాయకులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

వ్యాఘ్రవాహనంపై బాలచాముండేశ్వరి

అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రం అమరావతిలో వేంచేసియున్న బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శాస్త్రోక్తంగా అమరేశ్వరుని ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వామివారి కల్యాణానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించే ప్రక్రియలో భాగంగా ధ్వజపటాన్ని ఆవిష్కరించి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గురువారం ఉదయం స్వామివారికి నిత్యహోమం నిర్వహించి బలిహరణ కార్యక్రమాన్ని పూర్తిచేశారు. సాయంత్రం పెండ్లికుమారుడైన అమ రేశ్వరుడిని పల్లకీలో, పెండ్లి కుమార్తె బాలచాముండేశ్వరీదేవిని పులివాహనంపై అత్యంత వైభవోపేతంగా ఊరేగించారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ వేమూరి గోపినాథశర్మ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన భక్తులకు దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాన్ని, తాగునీటిని అందిస్తామన్నారు. అలాగే శివరాత్రి, రథోత్సవం రోజున దేవాలయాన్ని సందర్శించే భక్తులకు అందించే లడ్డూప్రసాదం కోసం 50వేల లడ్డూలను తయారు చేయించి అందుబాటులో ఉంచుతున్నామన్నారు.



అమరావతి పుర వీధులలో ఊరేగుతున్న బాలచాముండేశ్వరిదేవి

బ్రహ్మోత్సవాలలో నేడు..

బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి వారికి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన ఉదయం 3గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు ప్రారంభిస్తారు. రాత్రి 9 గంటలకు లింగోద్భవ కాలాన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను నిర్వహిస్తారు. రాత్రి ఒంటిగంటకు ఎదుర్కోల ఉత్సవం, రెండు గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుంది.

సుస్థిర జీవనోపాధికి 'చేయూత'



కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేస్తున్న జేసీ శ్యాంప్రసాదు, అధికారులు

- జిల్లాలో 96,862మంది లబ్ధిదారులకు రూ.181.61 కోట్లు
- కలెక్టరేట్‌లో వైఎస్సార్‌ చేయూత మెగా చెక్కు అందజేసిన జేసీ శ్యాంప్రసాదు

నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్‌ చేయూత పథకం ద్వారా జిల్లాలోని 96,862 మహిళా లబ్ధిదారులకు రూ.181.61కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేసిందని జిల్లా జాయింట్‌ కలెక్టర్‌ ఎ.శ్యాంప్రసాదు పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం పిసినికాడ నుంచి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మలకి ఆర్థిక సహాయాన్ని బటన్‌ నొక్కి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్‌ ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్‌ నుంచి ట్రైనీ కలెక్టర్‌ కల్పశ్రీ, లబ్ధిదారులతో కలిసి వీక్షించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇప్పటివరకు ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఏడాదికి రూ.18,750లు చొప్పున మొత్తం రూ.612.03కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిందన్నారు. మహిళా లబ్ధిదారులకు సుస్థిర జీవనోపాధిని ప్రోత్సహిస్తూ అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకు ప్రభుత్వం బహుళజాతి కంపెనీలైన అమూల్‌, హిందుస్థాన్‌ యూనిలీవర్‌ లిమిటెడ్‌, ఐటీసీ లిమిటెడ్‌, ప్రాక్టర్‌ – గాంబుల్‌, రిలయన్స్‌ రిటైల్‌, రిలయన్స్‌ –ఆజియో బిజినెస్‌ (టెక్స్‌టైల్‌), గ్రామీణ వికాస కేంద్రం, పీఅండ్‌జీ (శానిటరీ నేప్‌కిన్‌లు) వంటి సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు అనూష, డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్‌ పాల్గొన్నారు.

జిల్లాలో జీవనోపాధులు ఇలా..

రిటైల్‌ స్టోర్స్‌ (కిరాణా వ్యాపారం) 4,458, టెక్స్‌టైల్స్‌ (బట్టల వ్యాపారం) 1,445, పాడిగేదెలు, ఆవులు 13,934, గొర్రెలు, మేకలు 33,320, పెరటి కోళ్ల పెంపకం 2,477, వ్యవసాయేతర జీవనోపాధి 6,542, ఇతర జీవనోపాధులు 3,043లు. మొత్తం 63,774.

మా కుటుంబానికి ఉపాధి చూపించారు



వైయస్సార్‌ చేయూత పథకం కింద వచ్చిన డబ్బులతో రెండు ఆవులను కొనుగోలు చేశాను. పొదుపు పథకం ద్వారా లోను తీసుకొని మరో రెండు ఆవులను కొనుగోలు చేశాను. ఆ నాలుగు ఆవులు ఈ రోజు పది ఆవులుగా పెరిగాయి. నా భర్తకు నాకు ఉపాధి లభించింది. మరికొంతమందికి చూపిస్తున్నాం. వైఎస్సార్‌ చేయూత పథకం మా కుటుంబానికి దారి చూపించింది.

– షేక్‌ ఖాసింబీ, పిఠాపురం గ్రామం, ఈపూరు మండలం

ప్రశాంత వాతావరణంలో దర్శించుకునేలా విధులు

పోలీస్‌ సిబ్బందికి ఐజీ పాలరాజు సూచన

నరసరావుపేట రూరల్‌: భక్తులు ప్రశాంత వాతావరణంలో త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేలా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్‌ ఐజీ పాలరాజు తెలిపారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటప్పకొండలో జరిగే తిరునాళ్లలో బందోబస్తు విధులకు హాజరైన 3వేలమంది పోలీసు అధికారులు, సిబ్బందికి జెడ్పీ హైస్కూల్‌లో ఐజీ పాలరాజ్‌, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి బ్రీఫింగ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరునాళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్ట ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. ట్రాఫిక్‌ సమస్య తలెత్తకుండా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించి పోలీసు శాఖ ప్రత్యేకతను చాటిచెప్పాలని తెలిపారు.



పోలీస్‌ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఐజీ పాలరాజు, చిత్రంలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

చరిత్రలో నిలిచిపోయేలా 'సిద్ధం'

- రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి
- చిలకలూరిపేటలో సిద్ధం సభ సన్నాహక సమావేశం



సిద్ధం పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌, మల్లెల రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట: చరిత్రలో నిలిచిపోయేలా సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌ సీపీ రీజినల్‌ కో–ఆర్డినేటర్‌, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పిలుపు నిచ్చారు. చిలకలూరిపేట పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్‌ సీపీ ఎన్నికల కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 10న మేదరమెట్ల వద్ద నిర్వహించనున్న సిద్ధం సభ సన్నాహక సభను నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ముఖ్యమంత్రిగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. నవరత్న పథకాలతో జనరంజక పాలనను సీఎం జగన్‌ అందిస్తున్నారన్నారు.

తిరిగి ఆయన అధికారంలోకి వస్తే ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకొనేందుకు ప్రజలు సిద్ధం సభకు తరలిరావాలన్నారు. నియోజకవర్గం నుంచి పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు, నరసరావుపేట లోక్‌సభ సమన్వయకర్త పి.అనిల్‌ కుమార్‌ యాదవ్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.

ప్రతిష్టాత్మకంగా భావించాలి ..

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ మాట్లాడుతూ సిద్ధం సభను విజయవంతం చేసే విషయంలో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతిష్టాత్మకంగా భావించాలని కోరారు. సభ నిర్వహించనున్న మేదరమెట్ల ప్రాంతం చిలకలూరిపేట నుంచి ఎక్కువ మంది తరలివెళ్లేందుకు అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ప్రతి కార్యకర్త సిద్ధం సభకు తరలిరావాలని, ఆ బాధ్యతను నాయకులు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయభాస్కరరెడ్డి మాట్లాడారు. పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఏవీఎం సుభాని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జేసీఎస్‌ రాష్ట్ర కన్వీనర్‌ రవీంద్రనాథ్‌రెడ్డి, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు గుత్తా యాములయ్య, ఘంటా శంకర్‌, అనిల్‌కుమార్‌, షేక్‌ గాలిబ్‌షా, బేరింగ్‌మౌలాలి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్‌ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధం' విజయవంతంలో భాగస్వాములు కావాలి

- టీడీపీ నిర్వహించిన జయహో బీసీ సభ అట్టర్‌ ఫ్లాప్‌
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



వైఎస్సార్‌ సీపీ శ్రేణులతో కలిసి బుల్లెట్‌పై గ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ముఖ్యమంత్రి, వైఎస్సార్‌ సీపీ అధినేత వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 10వ తేదీన మేదరమెట్ల వద్ద నిర్వహించనున్న సిద్ధం సభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. సిద్ధం సభకు జన సమీకరణలో భాగంగా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం, నందిగం, గుడిపూడి, లక్ష్మీపురం, ఫణిదం, భట్లూరు, కట్టమూరు, దీపాలదిన్నెపాలెం, అబ్బూరు, గండ్లూరు గ్రామాల్లో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ప్రతి కార్యకర్త సిద్ధం సభకు తరలి రావాలని ఆ బాధ్యత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తీసుకోవాలన్నారు. టీడీపీ, జనసేన కలిసి నిర్వహించిన జయహో బీసీ సభ అట్టర్‌ ఫ్లాప్‌ అయిందన్నారు. వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఇప్పటికే అనేక నామినేటెడ్‌ పదవుల్లోనూ, చట్టసభల్లోనూ 50 శాతం పైగా బీసీలకు రిజర్వేషన్‌ కల్పిస్తున్న తరుణంలో టీడీపీ అధికారంలోకి వస్తే 34 శాతం రిజర్వేషన్‌ కల్పిస్తామనడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరు లోక్‌సభ ఎంపీలు, నాలుగు రాజ్యసభ ఎంపీలు, 9 మందికి మంత్రులు, ఇరువురికి డిప్యూటీ సీఎంలు, 31 మంది ఎమ్మెల్యేలు, 22 మందికి ఎమ్మెల్సీలతో పాటు 90 వేల మందికి వివిధ నామినేటెడ్‌ పోస్టులు ఇచ్చారన్నారు. సత్తెనపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం పర్యటించిన మంత్రి అంబటి రాంబాబు మార్గమధ్యలో పొలాల్లోకి వెళ్లి రైతులు, కూలీలతో ఆయన ముచ్చటించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కర్‌ రెడ్డి, ఎస్సీ సెల్‌ జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్‌, ధూళిపాళ్ల సహకార సంఘం చైర్మన్‌ నల్లబోతు శివనారాయణ, సంకటి శ్యాంసన్‌, ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యాత్రికులకు సకల సౌకర్యాలు

ఎమ్మెల్యే డాక్టర్‌ గోపిరెడ్డి



స్వాగతద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్‌ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్‌: కోటప్పకొండకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్‌ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కోటప్పకొండ జెడ్పీ హైస్కూల్‌ వద్ద రూ.35లక్షలతో నూతనంగా నిర్మించిన స్వాగతద్వారాన్ని ఎమ్మెల్యే డాక్టర్‌ గోపిరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. తిరునాళ్లకు వచ్చే ప్రభల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా స్వాగతద్వారాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. యాత్రికులు అధికారుల సూచనలు పాటించాలన్నారు. ట్రాఫిక్‌ సమస్య తలెత్తకుండా సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో స్వామి వారి దర్శనం చేసుకొనేలా ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, వైస్‌ ఎంపీపీ వెంకటప్పారెడ్డి, ట్రస్ట్‌ బోర్డు సభ్యుడు జాన్‌ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీలో బయటపడ్డ లుకలుకలు

మాజీ ఎంపీ జేడీ శీలంపై స్థానికుల ఆగ్రహం

చీరాలరూరల్: చీరాల కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు బయటపడ్డాయి. మాజీ ఎంపీ జేడీ శీలంపై స్థానిక పార్టీ ఇన్‌చార్జి దేవరపల్లి రంగారావు, ఇతర నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయమై గురువారం రంగారావు ఆధ్వర్యంలో నాయకులు సమావేశం నిర్వహించారు. చీరాలలో ఇన్‌చార్జికి సమాచారం లేకుండా నేను ఎంపీ అభ్యర్థినని జేడీ శీలం మీటింగులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా పని చేసిన శీలం మతిలేకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లుగా తాను పార్టీని అభివృద్ధి పథంలో పయనింపచేస్తుంటే ఆయన ఇప్పుడు చీరాల వచ్చి గ్రూపులు నడపడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. బాపట్ల ఎంపీ అభ్యర్థిగా స్థానికులకు టికెట్ ఇస్తే గెలుస్తారని చెప్పారు. అలా కాదని గ్రూపులు ఏర్పాటు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బండ్లమూడి విజయ్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి మెరిగ రమేష్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మస్తాన్ వలి, జిల్లా ఉపాధ్యక్షుడు జూటూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్లు తొలగించేందుకు యత్నం

- గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- 4 శాతం రిజర్వేషన్లతో ముస్లింలకు పలు ఉద్యోగాలు

పిడుగురాళ్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్ల కారణంగా అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, ఆ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులోని ముస్లిం షాదీఖానాపై నిర్మించిన రెండో అంతస్తు ప్రారంభం, ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత సుమారు 200 బైక్‌లతో షాదీఖానా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ యువ నాయకులు ఎండీ అలీం అధ్యక్షత వహించారు. అనంతరం రెండో అంతస్తు భవనం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కాసు



షాదీఖానా రెండో అంతస్తును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మహేష్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ ముస్లింల తల రాతను మార్చడానికి 4 శాతం రిజర్వేషన్ తెస్తే, బీజేపీ రిజర్వేషన్ తొలగిస్తామని అంటుంది, అటువంటి బీజేపీతో టీడీపీ అధినేత చంద్రబాబు పొత్తు పెట్టుకునేందుకు తిరుగుతున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటేనే ముస్లింల 4 శాతం రిజర్వేషన్ పదిలంగా ఉంటాయని అన్నారు. పట్టణంలో ఆటోనగర్‌ను పూర్తిచేసి మెకానిక్‌లకు అందించామని అన్నారు. నియోజకవర్గంలో 23 వేల ఇళ్ల పట్టాలు అందిస్తే అందులో 5 వేల మంది ముస్లిం అక్కచెల్లెమ్మలు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మన ప్రాంతంలో వైద్యశాల, వైద్య కళాశాలను నిర్మించారని తెలిపారు. అనంతరం ఇమాంలు, మోజంలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ మేస్త్రి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గఫార్, షేక్ కరీముల్లా కమాన్ కట్టల మేస్త్రి, గుంటూరు ఉమ్మడి జిల్లాల ఉలమాల అధ్యక్షుడు అబ్దుల్ బాషీద్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ బచ్చే మేస్త్రి, షాదిఖానా ప్రెసిడెంట్ ఎండీ బాబర్, కౌన్సిలర్లు షేక్ సైదావలి, షేక్ జానీ, షేక్ కరిముల్లా, ఎస్‌కే సైదావలి. కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ జబీర్, ముస్లిం యూత్ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

లారీని ఢీకొని డ్రైవరు మృతి

ఫిరంగిపురం: ఆగి ఉన్న లారీని మిర్చిలోడుతో వస్తున్న మరోలారీ ఢీకొన్న ఘటనలో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం బెంగళూరు నుంచి విజయవాడ వెళుతున్న లారీ మండలంలోని నుదురుపాడు గ్రామ శివారులో ఆగి ఉంది. నంద్యాల నుంచి మిర్చిలోడు తీసుకొని గుంటూరు వెళ్తున్న మరోలారీ ఆగిఉన్న లారీని ఢీకొంది. ఈ ఘటనలో నంద్యాల జిల్లా బుజునూరుకు చెందిన మిర్చిలోడు లారీ డ్రైవర్ సుబ్బారావు (47) అక్కడికక్కడే మృతిచెందాడు. లారీలోని మరో యువకుడు పవన్‌కు తీవ్రగాయాలయ్యాయి.

ఘనంగా మొదలైన సాగర్‌మాత మహోత్సవాలు

విజయపురిసౌత్: శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ, వాత్సల్యాలను భక్తులకు ప్రసాదించాలని గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్ ప్రార్థించారు. మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో గురువారం ప్రారంభమైన సాగర్‌మాత మహోత్సవాలను పురస్కరించుకొని జరిగిన సమష్టి దివ్యబలిపూజ కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. పరిశుద్ధాత్మ అయిన ఏసుక్రీస్తుకు జన్మను ప్రసాదించిన సాగర్‌మాత(మరియమ్మ) ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, ఆ తల్లిని భక్తి విశ్వాసాలతో పూజిస్తే కోరికలతోపాటు పాపాలు సైతం చెరిగిపోతాయని ఉద్బోధించారు. పరిపూర్ణమైన హృదయంతో, జ్ఞానంతో, వివేకంతో ఏసుక్రీస్తును ప్రార్థించాలని కోరారు. మహోత్సవాల సందర్భంగా ఆలయాలను, జపమాల క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం 5.30గంటలకు సాగర్‌మాత విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్‌చే, 6.30గంటలకు గురుశ్రీ జోసఫ్ తంబి అన్నెంచే దివ్యబలిపూజ, 10గంటలకు గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్‌చే జపమాల, స్తుతి ఆరాధన, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం, 2గంటలకు గురుశ్రీ గోపు జోసఫ్‌చే వాక్య పరిచర్య, స్వస్థత ప్రార్థనలు, 5.30 గంటలకు గురుశ్రీ అల్లం చిన్న శౌరెడ్డిచే దివ్యబలిపూజ, వాక్య పరిచర్య, 7.30గంటలకు కొవ్వొత్తులతో తేరు ప్రదక్షిణ, రాత్రి 8గంటలకు సాగర్‌మాత కళాకారుల బృందంచే సంసోను–డెలీల బుర్రకథ, రాత్రి 9గంటలకు రక్తబలి బైబిల్ నాటకం కార్యక్రమాలు నిర్వహించారు.



దివ్యబలి పూజా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గురుశ్రీ జోసఫ్

భారీగా తరలివచ్చిన భక్తులు

సాగర్‌మాత మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో విజయపురిసౌత్ కళకళలాడింది. స్థానిక లాంచీస్టేషన్ సెంటర్ నుంచి సాగర్‌మాత దేవాలయం వరకు రోడ్డుకు ఇరువైపుల తినుబండారాల కేంద్రాలు, ఫ్యాన్సీషాపులు, వివిధ రకాలైన ఆటబొమ్మల షాపులు వెలిశాయి. సాగర్‌మాత ప్రాంగణంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జెయింట్‌వీల్, రంగులరాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాగర్‌మాత దేవాలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు.

మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా



బోల్తాపడిన మిర్చికూలీల ట్రాక్టర్



చికిత్సపొందుతున్న కూలీలు

15 మందికి తీవ్రగాయాలు

క్రోసూరు: మండలంలోని 88త్యాళ్లూరు, గుడిపాడు గ్రామాల మధ్యలో మిర్చికూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలాల్లో పడిపోయిన ప్రమాదంలో 15 మందికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్‌ఐ షఫీ తెలిపిన వివరాల మేరకు సత్తెనపల్లి మండలం బట్లూరు గ్రామంలో కర్నాటక నుంచి మిర్చి కోతల కోసం కూలీలు వచ్చి ఉంటున్నారు. వారిని ఇతర గ్రామాల రైతులు కూడా మిర్చి కోతలకు తీసుకెళ్తుంటారు. ఈ క్రమంలోనే క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామంలోని శివగంగయ్య అనే రైతు పొలంలో 25 మంది పనులకు వచ్చి తిరిగి వెళ్తున్నారు. గాదెవారిపాలెం దాటి మూడు, నాలుగు కిలోమీటర్ల పరిధిలో గుడిపాడు, 88 త్యాళ్లూరు గ్రామాల మధ్యలో ట్రాక్టర్ అదుపుతప్పి పొలాల్లోని కాలువలో పడిపోయింది. దీంతో ట్రాక్టర్‌లోని కూలీలు, డ్రైవర్‌తో కలిపి 15 మందికి తీవ్రగాయాలై కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో కొంత మందిని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా, కొంతమందిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కూలీలందరూ కర్నాటకకు చెందిన వారు.

రాష్ట్రస్థాయి పోలు రాధ ఎడ్ల విజేత బాపట్ల

ముగిసిన రాష్ట్రస్థాయి పోలు రాధ ఎడ్ల పోటీలు

చినగంజాం: శివరాత్రి పండుగను పురస్కరించుకొని సోపిరాల రామకోటేశ్వరాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి నాటుబండి పోలు రాధ ఎడ్లపోటీలు గురువారం వేకువజామున ముగిశాయి. పోటీలలో బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం పాగడదండవారిపాలెం గ్రామానికి చెందిన కుంచాల వేదాంతరెడ్డి ఎడ్ల జత నిర్ణీత వ్యవధిలో 3,254 అడుగులు లాగి ప్రథమ స్థానం రాగా ఆలయ కమిటీ చైర్మన్ టీఏ స్వార్ ఆంజనేయులు రూ.25 వేలు, వేటపాలేనికి చెందిన బల్లేపల్లి కోటేశ్వరరావుకు చెందిన ఎడ్ల జత 3250 అడుగులు లాగి ద్వితీయ స్థానం సాధించాయి. ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు రూ.20 వేలు, బాపట్ల మండలం కొత్తపాలెంనకు చెందిన కావూరి వెంకటేశ్వర్‌రెడ్డి ఎడ్ల జత 3,155 అడుగులు లాగి మూడోస్థానం రాగా టీ రాఘవయ్య, జ్ఞాపకార్థం వారి కుమార్తె పద్మజ రూ.15 వేలు, చినగంజాం మండలం కొత్తగొల్లపాలేనికి చెందిన గోగినేని అశోక్ ఎడ్ల జత 3091 అడుగులు లాగి నాలుగో స్థానం రాగా పర్వతరెడ్డి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రంగనాథ్ రూ.10 వేలు, సోపిరాలకు చెందిన చెరుకూరి భాస్కరరావు ఎడ్ల జత 3000 అడుగులు లాగి 5వ స్థానం రాగా నరహరి శ్రీను రూ.8 వేలు, ఈపూరుపాలేనికి చెందిన జీ పూర్ణచంద్రరావు ఎడ్ల జత 2,998 అడుగులు లాగి ఆరో స్థానం రాగా కుర్రి వెంకటేశ్వర్లు కుమారులు రూ.6 వేలు, ఈపూరుపాలేనికి చెందిన బాల వెంకటేశ్వర్లు ఎడ్ల జత 2,990 అడుగులు లాగి 7వ స్థానంలో నిలువగా చెరుకూరి నాగేశ్వరరావు రూ.5 వేలు, బాపట్ల మండలం ఆసోదివారిపాలెంనకు చెందిన కే చంద్రయ్య ఎడ్ల జత 2919 అడుగులు లాగి 8వ స్థానం రాగా చెరుకూరి వీరయ్య, సుబ్బరావమ్మల కుమారుడు భాస్కరరావు రూ.4 వేలు, 9వ స్థానంలో చినగంజాం మండలం కడవకుదురుకు చెందిన కే మహేశ్వరి ఎడ్ల జత 2819 అడుగులు దూరం లాగి విజేతలుగా నిలిచారు. వారికి గోగినేని నాగరాజు రూ.3 వేలు నగదు బహుమతులుగా అందజేశారు.



ఎడ్ల పోటీలో విజేతలకు బహుమతులందిస్తున్న నిర్వాహకులు

అందరి దేవుడు.. క్వారీ బాలకోటేశ్వరుడు

చేబ్రోలు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వడ్లమూడి క్వారీలోగల బాలకోటేశ్వరస్వామి దేవాలయం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకొంది. రంగులతో ఆలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. జిల్లాలో కోటప్పకొండ తిరునాళ్ల తరువాత చెప్పుకోదగిన చేబ్రోలు వడ్లమూడి క్వారీ తిరునాళ్లకు ఓ ప్రత్యేకత ఉంది. భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా బాలకోటేశ్వరస్వామి ఇక్కడ విరాజిల్లుతున్నాడు. సుమారు వందేళ్ల ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం వద్ద సుమారు 80 ఏళ్ల నుంచి తిరునాళ్ల జరుగుతోంది. మొట్టమొదటిసారిగా చేబ్రోలు మండలం గొడవర్రు గ్రామస్తులు ప్రభను తిరునాళ్లకు తీసుకువచ్చినట్లు సమాచారం. ఏటా తిరునాళ్లకు జిల్లా నలుమూల నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తుంటారు. ఇక్కడ దేవునికి మొక్కుకుంటే కోర్కెలు తీరతాయని భక్తుల నమ్మకం. అంతేకాదు ఈ దేవాలయం చుట్టూ తమ పశువులను తీసుకువచ్చి రైతులు ప్రదక్షిణలు చేయిస్తారు. భారీ విద్యుత్ ప్రభలు ఈ తిరునాళ్లలో ప్రత్యేక ఆకర్షణ. నారాకోడూరు, గుండవరం, గొడవర్రు, సుద్దపల్లి, చేబ్రోలు, శలపాడు, శేకూరు, వడ్లమూడి గ్రామాలనుంచి 15 వరకు భారీ విద్యుత్ ప్రభలు, వందల సంఖ్యలో చిన్న ప్రభలు తిరునాళ్లకు దేవాలయానికి వస్తాయి.



మహిళా సాధికారత సీఎం జగన్‌తోనే సాధ్యం

మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళా సాధికారత సాధ్యమైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆయన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు గురువారం తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లోనూ మహిళలకు పెద్దపీట వేశారన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రతి కుటుంబంలోనూ ఆడపిల్లలను బాగా చదివించాలని మంత్రి సూచించారు.

కోటప్పకొండలో స్కౌట్స్, పోలీసులకు భోజనాలు ఏర్పాటు

తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్

నరసరావుపేట: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండకు వచ్చే భక్తుల భద్రతా పర్యవేక్షణ నిమిత్తం సేవా శిబిరం క్యాంపునకు విచ్చేసిన 500 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ సిబ్బందికి, 3వేలమంది పోలీస్ సిబ్బందికి తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు అల్పాహార, భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. శిబిరాన్ని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చేసే సేవా కార్యక్రమాలు వారిలో దేశభక్తిని, సేవాతత్పరతను పెంపొందిస్తాయని అన్నారు. 13ఏళ్లుగా భక్తుల సేవ, సహాయ కార్యక్రమాల నిమిత్తం కోటప్పకొండ తిరునాళ్లకు విచ్చేస్తున్న పోలీస్ సిబ్బందికి మూడు రోజుల పాటు భోజన సదుపాయాలను అందజేస్తున్నారని, ఈ ఏడాది కూడా ఏర్పాటు చేశారని అన్నారు. అంకుఠిత దీక్షతో పోలీస్ సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ అందిస్తున్న ఈ సేవలు వెలకట్టలేనివని అన్నారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు తులసి యోగీష్ చంద్ర మెమొంటోలు అందజేశారు. స్కౌట్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, క్యాంపు కన్వీనర్ రాంబాబు, క్యాంపు ఆఫీసర్ శ్రీనివాసరావు క్యాంప్ సహాయకులు వి.వి. హరనాథ్, ఎం.కృష్ణయ్య, షేక్ దావూద్, ఎస్.అంజిరెడ్డి, విద్యార్థులు, తులసి సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



కోటప్పకొండలో స్కౌట్స్‌కు భోజనాలు వడ్డిస్తున్న యోగీష్

నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు

- విద్యుత్ శాఖ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ జయభారతరావు
- ఏర్పాట్లు పరిశీలన

అమరావతి: మహాశివరాత్రి ఉత్సవాలకు పంచారామక్షేత్రమైన అమరావతిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు విద్యుత్‌శాఖ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ బి.జయభారతరావు చెప్పారు. గురువారం రాత్రి ఆయన అమరావతి దేవస్థానంలో, అమరేశ్వర ఘాట్‌లో విద్యుత్‌శాఖ చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలలో మూడురోజులు అదనంగా 50మంది సిబ్బందిని, పర్యవేక్షణకు నలుగురు ఏఈలను నియమించామని తెలిపారు. దేవాలయ పరిసర ప్రాంతాలకు రెండు 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. దేవాలయానికి 11 కేవీ ఎక్స్‌ప్రెస్ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే తాడికొండ, రాయపూడి లైన్ల నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్నామన్నారు. ఆయన వెంట సీఆర్‌డీఏ ఎస్ఈ పి.విజయకుమార్, ఈఈ టి తులసీరాం, ఏడీఈ కోటేశ్వరరావు, ఏఈ అశోక్‌కుమార్, ఎల్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్‌శాఖ ఏర్పాట్లను పరిశీలిస్తున్న విద్యుత్ శాఖ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ జయభారతరావు

రేపటి నుంచి ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం

నరసరావుపేట ఈస్ట్: ఇంటర్మీడియెట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇంటర్‌బోర్డు జిల్లా కార్యాలయం ఉన్న కె.ఆర్.జూనియర్ కళాశాలను మూల్యాంకన కేంద్రంగా అధికారులు నిర్ణయించారు. ఈనెల 9వతేదీ నుంచి సంస్కృతం పేపర్‌తో మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఈనెల 18వతేదీ నుంచి లాంగ్వేజ్ సబ్జెక్ట్‌లతో పాటు గ్రూప్ సబ్జెక్ట్‌ల మూల్యంకనం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే డిస్ట్రిక్ట్ రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి జవాబు పత్రాల రాక ప్రారంభమైంది. తొలిసారిగా ఏర్పడిన కేంద్రంలో దాదాపు 2లక్షల జవాబు పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు. ఇందుకోసం 15మంది అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ల పర్యవేక్షణలో దాదాపు 50మంది చీఫ్ ఎగ్జామినర్లు, 300మంది వరకు ఎగ్జామినర్లు, వీరితో పాటు స్క్రూటినైజర్లు విధుల్లో పాల్గొంటారు. వీరితో పాటు ఇద్దరు ఏసీఓ జనరల్ బాధ్యతలు నిర్వహిస్తూ క్యాంప్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. కె.ఆర్.కళాశాలలోని 14 గదులను మూల్యాంకనానికి కేటాయించారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం...



ఈనెల 9వతేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియేట్ వాల్యూయేషన్‌కు కె.ఆర్ కళాశాల సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పల్నాడుజిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారిగా సెంటర్ కేటాయించటంతో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా, అధ్యాపకులు ఆహ్లాదకర వాతావరణంలో మూల్యాంకన చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దాదాపు 2లక్షల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు.

– ఎం.నీలావతిదేవి, డీఈఐఓ, పల్నాడుజిల్లా

జిల్లాలో ఆరుగురు విద్యార్థులు డిబార్

సత్తెనపల్లి: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టు పడ్డారు. గురువారం సీనియర్ ఇంటర్మీడియట్ గణితం–2 పరీక్షలో చిలకలూరిపేట మోడరన్ జూనియర్ కళాశాలకు చెందిన ఒకరు, నూజెండ్ల మండలం ఉప్పలపాడు ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్‌జేసీలో ఒకేషనల్‌కు సంబంధించిన ఐదుగురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు పల్నాడు జిల్లా డీవీఈవో నీలావతిదేవి తెలిపారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి 14,322 మంది హాజరు కావాల్సి ఉండగా 13,760 మంది హాజరయ్యారు. 556 మంది గైర్హాజరయ్యారు. వీరిలో ఇంటర్మీడియట్ జనరల్ విద్యార్థులు 13,711 మంది గాను 13,194 మంది హాజరుకాక 513 మంది, ఒకేషనల్ 612 మందిగాను 566 మంది హాజరు కాక 43 మంది గైర్హాజరయ్యారు.